# టీబీజీకేఎస్‌తోనే హక్కుల సాధన



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్

- **ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్**

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 8 : టీబీజీకేఎస్‌తోనే గని కార్మికుల హక్కుల సాధన సాధ్యమని సంఘం ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం ఓసీపీ-3 ప్రాజెక్టు షావల్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో కార్మికులను కలిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. పదేళ్లలో కార్మికులు అడగకుండానే అనేక హక్కులు సాధించామని గుర్తు చేశారు. టీబీజీకేఎస్ స్వప్రయోజనాలను కాకుండా సింగరేణి ఉద్యోగుల ఆర్థిక, చట్టపరమైన హక్కుల కోసం పోరాడుతుందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడగకుండానే కార్మికులకు ఎన్నో ప్రయోజనాలు కలిగే హక్కులు అమలు చేశారన్నారు. ఓట్ల కోసం కార్మికులను మభ్య పెట్టే జాతీయ సంఘాలు సింగరేణిలో అమలవుతున్న హక్కులు కోల్ ఇండియాలో అమలు చేయిస్తున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ రాజమౌళి, చంద్రమౌళి, బొడ్డు రవీందర్, సూరినేని ప్రవీణ్‌కుమార్, నర్సింహులు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

# హక్కులు సాధించాం.. ఆదరించండి

- **టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**



ఎస్ఆర్పీ 3గనిపై మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 8: టీబీజీకేఎస్ సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించిందని, ఒక్క ఆందోళన లేకుండా 60కి పైగా హక్కులు తీసుకువచ్చిన టీబీజీకేఎస్ యూనియన్‌కు మాత్రమే కార్మికులను ఓటు అడిగే హక్కు ఉందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 19 వేల పైచిలుకు మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. 190 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను సంవత్సరంలోపే పర్మినెంట్ చేపించిన చరిత్ర టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 49శాతం సింగరేణి వాటాను కేంద్రానికి అప్పజెప్పారనీ, దీనికి అప్పటి గుర్తింపు సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు మద్దతు తెలిపాయని ఆరోపించారు. ఈ సంఘాలకు సింగరేణి కార్మికుల ఓట్లు అడిగే హక్కులేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులకు తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, పర్సెంట్ విద్యుత్ చార్జీల రద్దు, కార్మికులకు ఏసీ సౌకర్యం, క్యాడర్ స్కీం సమస్య పరిష్కారం, పారదర్శకంగా సర్ఫేస్ జనరల్ మజ్దూర్లకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. సింగరేణిలో మహిళలకు సైతం ఉద్యోగావకాశం కల్పించి చరిత్ర సృష్టించామని తెలిపారు. అనేక హక్కులు కల్పించిన టీబీజీకేఎస్‌కు కార్మికులు అండగా ఉండి, మరోసారి గెలిపించాలని కోరారు. టీబీజీకేఎస్‌లో ముఖ్యనేతలు యూనియన్ మారుతున్నారని చేస్తున్న అసత్య ప్రచారాన్ని కార్మికులు నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షుడు డీకొండ అన్నయ్య, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధులు వెంగల కుమారస్వామి, పెట్టం లక్ష్మణ్, కాశీరావు, బ్రాంచ్ కార్యదర్శులు పానుగంటి సత్తయ్య, కానుగంటి చంద్రయ్య, నాయకులు అన్వేష్‌రెడ్డి, చేరాలు, రిక్కుల గోపాల్‌రెడ్డి, సాదుల భాస్కర్, గోపినాయక్, ఉత్తేజ్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.



కొలనూర్‌లో గంగాదేవి కథ చెబుతున్న కళాకారులు

## వైభవంగా గంగాదేవి కథ

ఓదెల, డిసెంబర్ 8: మండలంలోని కొలనూర్ గ్రామంలో యాదవ కులస్తుల కోసం గంగాదేవి కథ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గొల్ల కులస్తు పుట్టుక నుంచి వారి జీవన స్థితిగతులు తెలిపే విషయాలను కథా రూపంలో ప్రజలకు వివరించారు. కుల సంఘం పెద్ద మనుషులు కొంగర అనిల్, సమ్మయ్య ఆధ్వర్యంలో గంగాదేవి, కాటమరాజు, పెద్దిరాజు, వంటి అనేక కథలను వారు తెలియజేశారు. గ్రామంలోని యాదవ కుల కుటుంబీకులు పెద్ద సంఖ్యలో ఈ పూజలకు హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై అవగాహన

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్ 8: సుల్తానాబాద్ సీఐ జగదీశ్, ఎస్ఐ విజేందర్ ఆధ్వర్యంలోశుక్రవారం రేగడిమద్దికుంటలో కళా బృందం ద్వారా అవగాహన కల్పించారు. సాంఘిక దురాచారాలు, సైబర్ నేరాలు, షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, డయల్ 100, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ వాటి గురించి, అభయ యాప్, ఇతర రుగ్మతలపై ఆట, పాటలు, నాటికల ద్వారా కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ విజేందర్, ప్రజాప్రతినిధులు, పోలీస్ కానిస్టేబుల్స్, గ్రామస్తులతో పాటు తదితరులు ఉన్నారు.

## ఏఐటీయూసీతోనే హక్కుల అమలు

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 8 : ఏఐటీయూసీతోనే హక్కులు అమలు సాధ్యమని ఉపాధ్యాక్షుడు ఎల్ ప్రకాశ్ అన్నారు. ఓసీపీ-3 ప్రాజెక్టు సీహెచ్‌పీలో శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో గుర్తింపు సంఘంగా పని చేసి హక్కులు సాధించగలిగామని తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో ఏఐటీయూసీకి ఓటు వేసి గెలిపిస్తే ఇన్‌కమ్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంటు, క్యాడర్ స్కీం అమలు తదితర హక్కులు సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కే. రాజరత్నం, అన్నారావు, బుర్ర తిరుపతి, సాంబశివరావు, రమేశ్, రాజ్‌కుమార్, కిషోర్, అంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.

## సీఐటీయూని గెలిపించండి

రామగిరి, డిసెంబర్ 8: సింగరేణిలో సీఐటీయూని గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి కోరారు. ఏఎల్‌పీ గనిలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణిలో సొంతింటి పథకంపై అలుపెరుగని పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు భూపాల్, దొమ్మటి కొమురయ్య, దేవర రవికుమార్, వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, వేణుగోపాల్, ప్రభాకర్, రవి, రంజిత్, జయరాం, రాజేశ్ తదితరులున్నారు.



ఓసీపీని సందర్శిస్తున్న ఎంఈసీఎల్ డైరెక్టర్, ఏరియా అధికారులు

# ఆర్జీ-3లో ఎంఈసీఎల్ డైరెక్టర్ పర్యటన

రామగిరి, డిసెంబర్ 8: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే శుక్రవారం సందర్శించారు. ముందుగా జీఎం కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీపీటీ ద్వారా ఓసీపీ-2 గని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుంచి పనులను పరిశీలించారు. గనిలోని ఇన్ ఫిట్ క్రషర్, స్ప్రెడర్లను సందర్శించారు. ఆర్జీ-3 జీఎం ఎస్ సుధాకర్ రావు గని వివరాలను వివరించారు. అలాగే ఏఎల్‌పీ గనిలో ఎయిర్ చిల్లింగ్ ప్లాంట్‌ను సందర్శించారు. డైరెక్టర్ పంకజ్ పాండే మాట్లాడతూ ఈ గనుల్లో ఉపయోగిస్తున్న అత్యుత్తమ టెక్నాలజీ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎలీషా, పీవో రాజేందర్, ఇంజనీర్ ఎం.నాగరాజు, ఎస్‌వో ఎంకే జనార్దన్, శివ నారాయణ, నారాయణ, సర్వే అధికారి రాజు, సేఫ్టీ అధికారి యాసిన్‌తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి



ఎస్టీపీపీలో టర్బైన్ మరమ్మతులు పరిశీలిస్తున్న ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణరావు

జైపూర్, డిసెంబర్ 8: జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రంలోని నిర్వహిస్తున్న మొదటి యూనిట్‌కు సంబంధించి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ అధికారులకు సూచించారు. శుక్రవారం విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన మొదటి యూనిట్‌కు సంబంధించి మరమ్మతు జరుగుతున్న టర్బైన్‌ను పరిశీలించారు. మరమ్మతుకు సంబంధించి అన్ని పరికరాలను సకాలంలో తెప్పించుకుని పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే పదిహేను రోజులకు పైగా మొదటి యూనిట్ విద్యుత్ ఉత్పత్తి నిలిచి పోయిన సంగతి విధితమే కాగా అధికారులు ఎప్పటికప్పుడు మరమ్మతు పనులను పరిశీలించి పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి ఉత్పత్తికి సంబందించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జీఎం ఈఅండ్ఎం బస్విరెడ్డి, చీఫ్‌ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం శ్రీనివాసులు, ఎస్ఓటూ డైరెక్టర్ కేవీ రావు, డీజీఎం ఆపరేషన్స్ వేణుగోపాల్, ఎస్ఓటూ సీటీసీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులు ప్రజాస్వామ్యంలో నిలవాలి

గోదావరిఖని, డిసెంబర్ 8: సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం పోరాడే ఏఐటీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం కోరారు. శుక్రవారం జీడీకే-2, ఓసీపీ-5లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో అధికార పార్టీ అండతో మనుగడ సాగించే సంఘాలు ఉద్యమాలు చేయలేవని, కార్మికుల పక్షాన పోరాడలేరని, కేవలం పైరవీలకే పరిమితం అవుతారని విమర్శించారు. అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న ఏ సంఘమైన ప్రశ్నించలేదని పేర్కొన్నారు. సింగరేణిలో సొంతింటి పథకం, మారుపేర్ల మార్పు, క్యాడర్ స్కీం, అలవెన్సుల పెంపు, మెడికల్ కాలేజీలో 50 శాతం సీట్ల రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పీ.రామస్వామి, వెంకటయ్య, శంకర్, నాగేందర్, వెంకటస్వామి, శ్రీధర్, ప్రభుదాస్, సతీశ్ బాబు, రాయుడు, శ్రీనివాస్, గోవిందరాజు, అరకాల సుధాకర్, సునీంద్ర, రమేష్‌తోపాటు కార్మికులు పాల్గొన్నారు. 2వ గనిపై దాదాపు 50 మంది వివిధ సంఘాల నుంచి ఏఐటీయూసీలో చేరారు. వారికి సీతారామయ్య, మడ్డి ఎల్లా గౌడ్‌లు ఏఐటీయూసీ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.

## ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్

గోదావరిఖని, డిసెంబర్ 8: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు సదానందం కోరారు. ఆర్జీ-1 సీఎస్‌పీ, సివిల్, ఏరియా దవాఖాన వద్ద శుక్రవారం నిర్వహిం చిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం బలపరిచిన గడియారం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు కుమార్ యాదవ్, దేవులపల్లి రాజేందర్, రవి కుమార్, పోచయ్య, మల్లికార్జున్, అన్వేష్, జగన్మోహన్, సాగర్, నాగరాజు, శ్రీనివాస్, సమ్మయ్య, పోలు మహేశ్, గంగాధర్, దార సుశీల, గణపతి, దామోదర్, అశోక్, చక్రవర్తి, శ్రీనివాస్, నర్సయ్య, ఆంజనేయులు, చంద్రరెడ్డి, వెంకటస్వామి, కుమారస్వామి పాల్గొన్నారు.